నిష్కర్షయైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 06-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 81 రూ॥ 6.00


## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-9








ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




# దోషులు తప్పించుకొని... అనిల్‌ను ఇరికించి!

## సినీ కార్మికుల భూమిలో పెద్దలకు స్థలాలెందుకు?



- అసలు రో హౌజ్‌లకు పర్మిషనే లేదు. ప్రత్యేక ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి వీలు లేదు.
- జీవో.నెం.658 లో చిత్రపురిలో అపార్ట్ మెంట్ ఫ్లాట్స్‌కు మాత్రమే పర్మిషన్ ఉంది
- 14 ఎకరాలు అక్రమంగా ఆక్రమించి రో హౌస్‌లు ఎలా కట్టుకున్నారు.
- రో హౌస్‌ల స్థానంలో కనీసం 2 వేల ఫ్లాట్స్ నిర్మాణం చేయొచ్చు.
- ట్విన్ టవర్స్ తో పాటు, 14 ఎకరాల్లో అపార్టుమెంట్లు కట్టాలి.
- పర్మిషన్ లేని రో హౌస్‌ల కూల్చివేతలు ఎవరు అడ్డుకుంటున్నారు!
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కాకుండా అడ్డు పడుతున్నదెవరు?

➢ఉన్న ఫలంగా "కాదంబరి" అమెరికా ఎందుకు చెక్కేసినట్లు! ➢నెపం "అనిల్" మీద నెట్టి తప్పించుకోవాలనుకుంటున్నదెవరు! ➢రో హౌజ్‌ల కేటాయింపు సమయంలో అనిల్ కుర్చీలో లేరు. ➢రో హౌజ్‌లకు సంబంధించిన అంశానికి అనిల్‌కు సంబంధం లేదు. ➢దొంగలు దొంగలు స్థలాలు పంచుకొని రో హౌస్‌లు కట్టుకున్నారు. ➢ప్రత్యేక ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి వీలు లేదు. ➢పెద్దలే గద్దలు..కార్మికులు సమిధలు! ➢"అనిల్"ను "బలికా బక్‌రా" చేసిందెవరు? ➢అసలు "అనిల్"ను ఇరికించిందెవరు? ➢ఇరవై ఏళ్ల చెలామణి సుద్దపూసలెవరు? ➢"అనిల్"ను ముందు పెట్టి నాటకాలాడిందెవరు! ➢గద్దలు ఇటు రో హౌస్‌లు అటు ఫ్లాట్లు కొట్టేశారు. ➢ఒక్కక్కరు పదుల సంఖ్యలో ఫ్లాట్లు ఎలా తీసుకున్నారు! ➢కార్మికులందరికీ న్యాయం చేయొచ్చు! ➢సమాధానాలు చెప్పాల్సిన సమయంలో ఎందుకు పారిపోయినట్లు! ➢అనిల్ ప్రశ్నలకు జవాబులు ఎందుకివ్వలేదు! ➢రో హౌస్‌లు తీసుకున్న వారు తేలుకుట్టిన దొంగలయ్యారు.

10 లో

# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-9






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# దోషులు తప్పించుకొని...





# అనిల్‌ను ఇరికించి!

## సినీ కార్మికుల భూమిలో పెద్దలకు స్థలాలెందుకు?

- జీవో.నెం.658 లో చిత్రపురిలో అపార్ట్ మెంట్ ఫ్లాట్స్‌కు మాత్రమే పర్మిషన్ ఉంది
- 14 ఎకరాలు అక్రమంగా ఆక్రమించి రో హౌస్‌లు ఎలా కట్టుకున్నారు.
- రో హౌస్‌ల స్థానంలో కనీసం 2 వేల ఫ్లాట్స్ నిర్మాణం చేయొచ్చు.
- ట్విన్ టవర్స్ తో పాటు, 14 ఎకరాల్లో అప్పార్టుమెంట్లు కట్టాలి.
- ఉన్న ఫలంగా "కాదంబరి" అమెరికా ఎందుకు చెక్కేసినట్లు!
- నెపం "అనిల్" మీద నెట్టి తప్పించుకోవాలనుకుంటున్నదెవరు!
- రో హౌజ్‌ల కేటాయింపు సమయంలో అనిల్ కుర్చీలో లేరు.
- రో హౌజ్‌లకు సంబంధించిన అంశానికి అనిల్‌కు సంబంధం లేదు.
- దొంగలు దొంగలు స్థలాలు పంచుకొని రో హౌస్‌లు కట్టుకున్నారు.
- పర్మిషన్ లేని రో హౌస్‌ల కూల్చివేతలు ఎవరు అడ్డుకుంటున్నారు!
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కాకుండా అడ్డు పడుతున్నదెవరు?
- అసలు రో హౌజ్‌లకు పర్మిషనే లేదు.
- ప్రత్యేక ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి వీలు లేదు.
- పెద్దలే గద్దలు..కార్మికులు సమిధలు!
- "అనిల్"ను "బలికా బక్రా" చేసిందెవరు?
- అసలు "అనిల్"ను ఇరికించిందెవరు?
- ఇరవై ఏళ్ల చెలామణి సుద్దపూసలెవరు?
- "అనిల్"ను ముందు పెట్టి నాటకాలాడిందెవరు!
- గద్దలు ఇటు రో హౌస్‌లు అటు ఫ్లాట్లు కొట్టేశారు.
- ఒక్కక్కరు పదుల సంఖ్యలో ఫ్లాట్లు ఎలా తీసుకున్నారు!
- కార్మికులందరికీ న్యాయం చేయొచ్చు!
- సమాధానాలు చెప్పాల్సిన సమయంలో ఎందుకు పారిపోయినట్లు!
- అనిల్ ప్రశ్నలకు జవాబులు ఎందుకివ్వలేదు!
- రో హౌస్‌లు తీసుకున్న వారు తేలుకుట్టిన దొంగలయ్యారు.







నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY




శనివారం 06-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 81 రూ॥ 6.00

## బీజేపీ కొత్త అధ్యక్షుడి కోసం

# కసరత్తు !

- కొలిక్కి రాని ఎంపిక వ్యవహారం
- ఎవరికి వారే తీవ్రంగా ప్రయత్నాలు



**హైదరాబాద్,నేటిధాత్రి:** బీజేపీ మూల సిద్ధాంతాలకు భిన్నంగా భారత రాజకీయాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో మోడీ ద్వయం ఎప్పటికప్పుడు అవసరమైన ఎత్తులు వేస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలంతా బిజెపి వైపు ఆకర్శితులు అయ్యేలా చేసుకోగలుగుతున్నారు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టగలిగే సమర్థులను వెదుకుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ఎంపిక జరగాల్సి ఉంది. ఎపిలో ఎంపిగా పురందేశ్వరి గెలుపొంది నందున ఆమెకు ఏదైనా కీలక పదవి అప్పగించే పరిస్థితి ఉందని అంటున్నారు. అలా జరిగితే ఇరు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల అసవరం ఏర్పడుతుంది. లేకుంటే తెలంగాణకు మాత్రం నియామకం తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి కొత్త అధ్యక్షుల నియామకం కేవలం ఆషామాషీగా చూడడం లేదు. బండి సంజయ్ అధ్యక్షుడిగా వచ్చిన తరవాతనే బిజెపి క్షేత్రస్థాయిలో వేళ్లూనుకుంది. ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంలో బండి సంజయ్ పడ్డ కష్టం మరెవరూ గతంలో పడివుండరు. ఎపిలో సోము వీర్రాజు కూడా కొంత దూకుడు ప్రభావం కలసి వచ్చింది. ఈ ఇద్దరినీ మార్చాక ఇప్పుడు మళ్లీ కొత్తవారిని తీసుకోక తప్పడం లేదు. తెలంగాణలో కవితకు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా బండి సంజయ్ తెగించి పోరాడాడు. ఎన్నికల సమయంలో పార్టీని బలోపేతం చేసిన వ్యక్తిని కాకుండా గతంలో పనిచేసిన కిషన్ రెడ్డిన నియమించడంలో ఔచిత్యం ఏమీ లేదు. కాంగ్రెస్‌ను అధికారంలోకి రాకుండా చూసేలా బిఆర్ఎస్, బిజెపిల మధ్య లోపాయకారి అవగాహన జరిగిందన్న ప్రచారం సాగింది. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. తెలంగాణ ప్రజలు కూడా ఆ తరహా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారనే ప్రచారం బండి సంజయ్ బాగా ముందుకు తీసుకుని వెళ్లారు. గ్రామాల్లో కూడా కమలదళం జెండాలు ఎగిరాయి. బండిని తప్పించరని భావించినా అందుకు పూర్తి భిన్నంగా జరిగింది. ఎందుకిలా జరిగిందన్న తర్జనభర్జనల తరవాత కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. ఆయన కేంద్రమంత్రి కావడంతో ఇప్పుడు మరోమారు కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. అయితే బిజెపిలో పోటీ బాగా ఉంది. డికె అరుణ, దర్మపురి అర్వింద్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, రామచంద్రరావు తదితరులంతా పోటీ పడుతున్నారు. రాజకీయాల్లో ఎవరి వ్యూహాలు వారివి. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీనైనా చీల్చడమో, లొంగదీసుకోవడమో చేయగలిగిన శక్తి మోదీకి ఉన్నదని గత పరిణామాలు నిరూపిస్తున్నాయి. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎందుకంటే దేశంలో మోడీ మార్క్ రాజకీయాలు చూస్తుంటే నిజమే కావచ్చన్న అభిప్రాయం కలగక మానదు. తెలంగాణలో 8 పార్లమెంట్ సీట్లు రావడం, బిఆర్ఎస్ క్రమంగా బలహీన పడడంతో ఇప్పుడు సమర్థుడైన వ్యక్తిని అధ్యక్షుడిని చేయాల్సి ఉంది. అందుకే బిజెపి ఆచాఇతూచి అడుగులు వేస్తోంది.

# నేడు తెలుగు రాష్ట్రాల

# అభివృద్ధి కలయిక

**శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం**

- ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- నివేదికలు సిద్ధం చేసిన అధికారులు
- సాయంత్రం భేటీలో పాల్గొననున్న అధికారులు





**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న శుభముహూర్తం వచ్చింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లు... అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు నేడు అంటే శనివారం చర్చకు కూర్చోనున్నారు. ఈ తరుణం కోసం అంత ఎదురు చూస్తుండగా ప్రజాభవన్‌లో ఏర్పాట్లు చేశారు. సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్యలు చేపట్టనున్నారు. చర్చించి పరిష్కరించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి లేఖ పంపారు. 'చర్చించుకుందా రండి' అంటూ ఆహ్వానం పంపారు. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. కాగా, విభజనకు సంబంధించి అపరిష్కృత అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే తొలిసారి కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరువురి నేతల మధ్య ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో ఉన్న సంస్థల విభజన సహా, ఇతర అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల అధికారులు చర్చల ప్రాతిపదికకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేశారు. ప్రధానంగా విద్యుత్ సంస్థలకు సంబంధించి బకాయిలపైనే సమస్య అపరిష్కృతంగా ఉంది. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.24 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. తెలంగాణనే తమకు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఏపీ వాదిస్తోంది. కాగా, ఇరు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన క్రమంలో విభజన అంశాలు సహా ఇతర అపరిష్కృత సమస్యలపైనా చర్చకు ముందడుగు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయన చొరవతో ఈ ఏడాది మార్చిలో ఏపీ భవన్‌కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధుల పంపిణీకి సంబంధించిన సమస్య సైతం పరిష్కార మయ్యాయి. విభజన వివాదాలపై ఇప్పటివరకూ ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య దాదాపు 30 సమావేశాలు జరిగాయి. అయితే, షెడ్యూల్ 9లో ఉన్న మొత్తం 91 సంస్థల ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోంశాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఇక మిగిలిన 23 సంస్థల పంపిణీపై ఏకాభిప్రాయం కుదరలేదు. అటు, 10వ షెడ్యూల్‌లోని 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్శిటీ, అంబేద్కర్ యూనివర్శిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి. ఈ అన్ని అంశాలపై శనివారం ముఖ్యమంత్రుల భేటీలో ఓ పరిష్కారం దొరకవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే, కృష్ణా జలాల పంపిణీ,కోర్టుల్లో ఉన్న పిటిషన్లు వెనక్కు తీసుకోవడం సహా.. భద్రాచలం మండలంలోని 5 గ్రామాలను తిరిగి తెలంగాణ కు ఇవ్వడం, తెలుగు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన, ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టంభన ఇలాంటి అనేక విషయాలు ఓ కొలిక్కి వస్తాయని ఇరు రాష్ట్రాల నేతలు, అధికారులు భావిస్తున్నారు. అటు, చంద్ర బాబుకు ఘన స్వాగతం పలికేందుకు టీటీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో భారీగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## కవితకు మరోసారి తీవ్ర నిరాశ



**ఢిల్లీ,నేటిధాత్రి:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఆమె జుడీషియల్ కస్టడీని జులై 18 వరకు రౌస్ అవెన్యూ కోర్ట్ పొడగించింది. నేటితో కవిత జ్యూడిషల్ కస్టడీ ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. కాగా ఏప్రిల్ 11న ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైలులో ఉన్నారు.కాగా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తీహార్ జైలులో ప్రశ్నించిన అనంతరం సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కవిత అరెస్ట్‌ను అధికారికంగా సీబీఐ ప్రకటించి, కోర్టుకు కూడా సమాచారం ఇచ్చింది. దీంతో ఈడీ కస్టడీలో ఉన్న సమయంలోనే కవిత మరోసారి అరెస్టయినట్టయింది. అటు ఈడీ.. ఇటు సీబీఐ అరెస్ట్ నేపథ్యంలో కవిత చాలా కాలంగా జైలులోనే ఉన్నారు. బెయిల్ కోసం ఆమె చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె దాఖలు చేసిన పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయి. కాగా కవితకు బెయిల్ దక్కకపోవడంపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర నిరాశకు గరవుతున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో క్రియాశీలక నాయకురాలైన కవిత జైలులో ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక కీలక నేతల జంపింగ్‌లతో బీఆర్ఎస్ సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. మరో ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరి

### నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు.. తీవ్రంగా ఖండించిన కేటీఆర్




**హైదరాబాద్ ,నేటిధాత్రి:** నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరిని, అవకాశవాదాన్ని ఎండగడుతూ ఉద్యోగాల సాధన కోసం డిమాండ్ చేస్తున్న నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు, వందల మంది విద్యార్థులపై పోలీసుల ద్వారా అణిచివేత కార్యక్రమాలని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నం చేసిన యువకులు నిరుద్యోగులను అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తప్పుపట్టారు. ఉద్యోగాల భర్తీ, గ్రూప్స్ నోటిఫికేషన్లలోని సమస్యలు, జాబ్ క్యాలెండర్ వంటి అంశాల పైన టీజీపీఎస్సీ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపి, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేయాలనుకున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు ఇదే నిరుద్యోగులతో స్వయంగా తమ పార్టీ నాయకులు రాహుల్ గాంధీతో మూలాఖాత్‌లు ఏర్పాటు చేయించి, అనేక నిరసన కార్యక్రమాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలోకి రాగానే వారిని అణచివేసే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేవలం ఎన్నికలకు ముందు భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు నిరుద్యోగులను వాడుకొని ఈరోజు వారు డిమాండ్ చేస్తున్న న్యాయమైన అంశాలపైన కూడా నోరు మెదపడం లేదన్నారు.

ప్రజా పాలన పేరును పదేపదే వల్లే వేసే కాంగ్రెస్ సర్కార్ జమానాలో యువకులకు, విద్యార్థులకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వంతో వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చెప్పిన జాబ్ క్యాలెండర్ తేదీల గడువు అయిపోయిందని, వెంటనే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న అన్ని నిరసన కార్యక్రమాలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈరోజు అరెస్టు చేసిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడమే

# నిరుద్యోగుల పాపమా..?


### ఓ నిరుద్యోగ యువతి ఆవేదన ఇదీ..!



**హైదరాబాద్,నేటిధాత్రి:** గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల సంఖ్య పెంచాలని ఈ ఏడాది మార్చి నుంచి నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పోస్టుల పెంపు కోసం మార్చి నుంచి వివిధ సందర్భాల్లో తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తూ వస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై స్పందించలేదు. ఈ క్రమంలో నిరుద్యోగ యువత టీజీఎస్‌పీఎస్సీ ముట్టడికి శుక్రవారం పిలుపునిచ్చింది. దీంతో భారీ సంఖ్యలో నిరుద్యోగులు టీజీఎస్‌పీఎస్సీ ముట్టడికి బయల్దేరారు. కానీ పోలీసులు ఎక్కడికక్కడ వారిని అడ్డుకుని, వివిధ పోలీసు స్టేషన్లకు తరలిస్తున్నారు. పోలీసుల బారికేడ్లను ఛేధించుకొని ఓ యువతి టీజీఎస్‌పీఎస్సీ కార్యాలయం వద్దకు దూసుకొచ్చి తన నిరసనను వ్యక్తం చేసింది. గ్రూప్ -2, గ్రూప్ -3 పోస్టుల సంఖ్య పెంచాలని గత నాలుగైదు నెలల నుంచి డిమాండ్ చేస్తున్నామని, కానీ రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని వాపోయింది ఆ యువతి. పోలీసులను అడ్డుపెట్టుకుని నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరిస్తుందని కన్నీరు పెట్టుకుంది. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడమే నిరుద్యోగులు చేసిన పాపమా..? అని ప్రశ్నించింది. నిరసన తెలపడం మా న్యాయమైన హక్కు. నిరుద్యోగుల నిరసనలకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారా..? అని నిలదీసింది. అంత భయం ఉంటే మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసింది. త్వరలోనే ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చి ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుతామని ఆ యువతి స్పష్టం చేసింది.

## ఈ నెల 10 నుంచి అగ్రికల్చర్

# డిప్లొమా కోర్సుల కౌన్సెలింగ్




**హైదరాబాద్,నేటిధాత్రి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు కౌన్సెలింగ్ తేదీలను యూనివర్సిటీ ప్రకటించింది. వర్సిటీ పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో రెండేళ్ల వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ డిప్లొమో కోర్సులకు ఈ నెల 10, 11, 12వ తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ రఘురామిరెడ్డి తెలిపారు. మూడేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కూడా ఇవే తేదీల్లో కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. కౌన్సిలింగ్ షెడ్యూల్, విద్యార్థులు తీసుకురావాల్సిన సర్టిఫికెట్లు, ఫీజు వివరాల కోసం www.pjtsau.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం ర్యాంకుల వారీగా కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు.

# తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం

- మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలి
- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగణ శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడిందని మాజీ ఎంపీ బోయిన్‌లపల్లి వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శాసన మండలి పూర్తిగా రద్దు అయ్యే ప్రమాదం ఉంది అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 పకారం శాసన మండలిలో కనీసం సీట్లు 40 ఉండాలని, అంత కంటే తక్కువ ఉండకూడదన్నారు. శాసనసభ సీట్లలో మూడో వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలన్నారు. కేంద్రం ప్రభుత్వం గత టర్మ్‌లో చేసిన రాజ్యాంగ సవరణతో ప్రస్తుతం శాసన మండలి ఉనికి ప్రమాదంలో పడిందన్నారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించిందని, దీంతో తెలంగాణ అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు. గత అసెంబ్లీ టర్మ్ ముగిసే వరకు ఆంగ్లో ఇండియన్ పదవీ కాలం ఉందని, దీంతో గత అసెంబ్లీ సమయం ముగిసే వరకు ఎలాంటి ముప్పు రాలేదని వినోద్ కుమార్ తెలిపారు. కానీ కేంద్రం చేసిన రాజ్యంగ సవరణ కొత్త అసెంబ్లీ నుంచి అమల్లోకి వచ్చిందని, ఇప్పుడు ఆంగ్లో ఇండియన్ సభ్యుడు అసెంబ్లీలో లేరని దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 119 మాత్రేనని, దాని ప్రకారం రాజ్యాంగ నిబంధనలు 1/3 కౌన్సిల్ సభ్యుల సంఖ్య 39కి పడిపోయిందన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీసం 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లుగా అవుతుందన్నారు. దీనిపై ఎవరైనా కోర్టు వెళితే వెంటనే మండలి రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలి అంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలని, చంద్రబాబు వస్తుతం కేంద్రంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుకు కృషి చేయాలని ఆయన సూచించారు. విభజన చట్టం 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో 153కు, ఏపీలో 225కు అసెంబ్లీ సీట్లను పెంచాల్సి ఉందన్నారు. గతంలో అసెంబ్లీ సీట్లను పూనర్విభజన చేయాలని కోరినా కేంద్రం స్పందించలేదని, కుంటి సాకులు చూపిందన్నారు. కానీ జమ్ము కశ్మీర్ లో అసెంబ్లీ సీట్లను పెంచుకున్నారని, కేంద్రానికి ఇష్టం ఉంటే సీట్లను పెంచుకుంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుతో మాట్లాడి విభజన చట్టంలో పేర్కొన్న విభజన



చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే విధంగా చూసి తెలంగాణ మండలి కొనసాగే విధంగా చూడాలన్నారు. శాసనమండలి అవసరమమని, పార్లమెంట్‌లో బిల్లు వచ్చిననాడు తాను సుదీర్ఘంగా ప్రసంగించానని ఆయన గుర్తు చేశారు. శాసనమండలిని కొనసాగించడానికి ప్రయత్నం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు.

# ఇదేం పైత్యం..

### టీజీఎస్‌పీఎస్సీ కార్యాలయం వద్ద రైతులను అరెస్టు చేసిన పోలీసులు..

**హైదరాబాద్,నేటిధాత్రి:** నిరుద్యోగులు టీజీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో టీజీఎస్‌పీఎస్సీ కార్యాలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తున్న సాధారణ వ్యక్తులను కూడా పోలీసులు వదలి పెట్టడం లేదు.

ఓ రైతు లుంగీ కట్టుకోని మరో ఇద్దరితో కలిసి నాంపల్లి ఏరియాలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. పోలీసులు ఆ రైతుతో పాటు మరో ఇద్దరిని అడ్డుకున్నారు. ఓ లాయర్ పట్ల కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మరి అతని బైక్ ఆపి పోలీసు వాహనంలో ఎక్కించారు. పోలీసు లాయర్ గల్లా పట్టుకోవడంతో ఆయన ఊగిపోయారు. ఇదేనా పోలీసులు ప్రవర్తించే తీరు అని మండిపడ్డారు.

నేటిధాత్రి
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
Saturday 06-7-2024 Page : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 72 Rs 6.00


Scan QR to hear and read this news in our Netidhatri

## Bad Elements In Temples Episode_2





Cooperation extended to corrupt persons

# The Anger Of Anjanna Turns Into Curse







Nobody cared the vigilance report


### No discussion made on frauds in the temple

Kavita never asked to take action against those fraudulent employees. Unfortunately BRS leaders stood in support of them, which caused to raise fearlessness and made them to indulge in corrupt practices in open. While they are under the protection of BRS leaders even present government unable to take action against them. Now nobody is showing any interest to discuss on prevailing problems in the temple. It astonishes that, cell phone coverage spread all over the country even into remotest areas along with forests like Nallamala, where as in Kondagattu even today no cell phone works. The main reason is no cell tower present here. No cell phone company came forward to establish cell tower here. Either government or employees never had shown interest towards it. Another prevailing problem is non availability of water. There is no proper water facility in the temple premises. Devotees have to depend on water bottles purchased in the shops. We can't believe that KCR doesn't know about prevailing water problem at Kondagattu. It is unfortunate that KCR reluctance to console the victims of bus accident that occurred near Kondagattu. 'We develop only some temples which we have interested' this attitude of rulers made Anjanna to become anger. Ultimate result is BRS lost its power. AP people pull down the government which continued its incivility acts at Tirupathi. Likewise the indifferent attitude of BRS government towards the Kondagattu became curse for it. There are no sheds made of leaves are present in the premises of the temple. No shelter to protect from the scorching sun. In general carpets spread all over the premises to facilitate the devotees not to feel burning sensation of their feet while walking during summer. That facility is also not here. There is no proper queue line for the devotees. Only at the time of Anjanna 'Maladharana' period temporary queue lines are being erected by giving contracts. This also causes benefit to contractors and employees who take commissions but no one take steps to establish permanent queue system.




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



- Only pleasing eyes of Anjanna gives blessings
- In past ten years KCR never bothered about Kondagattu
- This caused for the defeat of BRS
- Kavita worshiped Anjanna as household god
- No funds given during MP tenure
- Before elections leaders went in 'Q' to Kondagattu
- After elections nobody turn their eyes towards this temple
- Sent gifts to Tirupati Venkanna when Telangana formed.
- Sent jewellery to Vijyawada Kanakadurgamma
- But for Telangana deities shown only empty hand
- There is no proper water supply in Kondagattu
- No cell tower is present
- KTR never visited Kondagattu during ten years
- Kavita also never bothered this temple
- No punishments for corrupted employees
- No one stopped the exploitation at every stage
- Nobody cared the vigilance report
- Cooperation extended to corrupt persons
- All these acts accumulated in the form of sins
- Arrogance towards Anjanna caused to face curse
- Pawan Kalyan came and gone. No contribution to this temple
- Can Congress rulers takes steps to develop Kondagattu
- Will they forget Anjanna in the name of busy

HYDERABAD,NETIDHATHRI:

Kondagattu Anjaneyaswamy temple is unique in nature an one among the temples in Telangana. Not only from these state, devotees from other states also used to visit this temple in regular and have their darshan of Lord Hanuman. Large number of devotees who visits Vemulavada Rajanna temple won't return back without having darshan of Anjanna. Such a temple which has its spiritual importance has been neglected by the rulers and remains without any development. During Telangana movement KCR assured, he will develop the Telangana Templs those were under negligence of united rulers. After coming to power KCR had not show any interest towards temples in the state except the construction of Yadagiri Lakshminaras imhaswamy Temple. Those fought for the cause of Telangana never forget the words KCR who told that united rulers are showing their negligence towards the temples in Telangana. The Kondagattu Anjaneyaswamy temple is famous for its pervasiveness in Telangana state. Everybody thought that KCR definitely takes steps for the development of this temple but all of their hopes remain as day dreams with the attitude of negligence of KCR. In previous, being MP of Nizam abad Kavita used to visit the temple in frequent and participated in all types of celebrations held in the temple. She used to perform Homas, Yagas and other pujas at Anjanna temple. When she became MLC, she came here to take part in various celebrations like Hanumajjayanthi. Being such devotee to Anjanna she had not done anything for the development of this temple. When KCR government came to power in 2014 allegations exposed on some employees of this temple that they are indulging in fraudulent activities. Later Vigilence report also confirmed their corruption practices. Unfortunately KCR government didn't turn its eye towards this temple. Kavita who was in regular visits to this temple, never took any interest to review the prevailing situation in this temple.

## No proposals for permanent facilities

Employees won't show any interest to provide permanent facilities because if they are created, they will lose their income. There are no sufficient room facilities near the temple. Even there are some rooms there we can't see proper facilities to stay for one day. The people's representatives of Karimnagar never show interest on doing such good things for the sake of devotees who visits the temple. They never care that only the devotees causing income for the temple. At the same time the lands belong to temple subjected to illegal occupations which never bothered by either officials or the government. Present Deputy Chief Minister of Andhra Pradesh Pawan Kalyan before launching his party 'Janasena' vistied Kondagattu and worshiped lord Hanuman. This year election campaign also he started from here by offering pujas to his vehicle 'Vaarahi' at Kondagattu only. After winning the election he came here and paid his 'mokku' to God Hanuman but never told that he will contribute for the development of this temple. Even KCR after coming to power he paid his 'mokku' to all temples in AP but not in Telangana. Now it is the time for Revanth Reddy and Minister for endowments Konda Surekha to act against these corrupt people. If government resorts to take action against them, it will create not only fear among the corrupt employees but also confidence among the devotees and creates belief on the system. Government shall take steps to solve the prevailing problems in this temple. If the government do these things Anjanna may shower his blessings on Chief Minister and his cabinet colleagues.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం




# నూతన చట్టలపై అవగాహన కల్పించిన సీఐ

జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్, హుస్నాబాద్ షీ టీమ్ బృందం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుంది

చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు

ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు

సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి

చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు

ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారే

నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది

ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూ

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

**చేర్యాల నేటిధాత్రి:**

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉమాదేవి, అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాకుల వేలంపాటను వెనక్కి తీసుకోవాలి

▶▶ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,ప్రదర్శన




**భూపాలపల్లి, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి బచావో నినాదంతో వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం ఏఐటీయూసీ సిఐటియు కార్మికులు కలిసి గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ, మానవహారం ప్రదర్శన నిర్వహించారు.

వామపక్ష పార్టీలు నిర్వహించిన ఈ భారీ ర్యాలీకి ముఖ్యఅతిథిగా లిఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్క సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముష్క సమ్మయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగినటువంటి సింగరేణినీ ఈ తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు.సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని వెంటనే సింగరేణిలో బొగ్గును వెలికి తీసే ప్రక్రియ సింగరేణికి ఇవ్వాలని వేలం వేయవద్దని అన్నారు,సింగరేణి నీ కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తామని అవసరమైతే తెలంగాణ బంద్ కు కూడా పిలుపునిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.దానికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వంతు బాధ్యతగా నిలబడాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి వేలంపాట నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో సింగరేణి గని కార్మికుల సమ్మె చేపట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంకు వచ్చినప్పుడు ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకమని దొంగ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని, కార్మికులకు అండగా ఉంటా అని నమ్మబలికి ఈరోజు సింగరేణినే లేకుండా చేస్తున్నారని వారన్నారు. గణేష్ చౌక్ నుండి అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున సుమారు 200 మందితో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి మానవహారం చేపట్టడం జరిగింది. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ప్రజా సంఘాలు నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం ఏఐటీయూసీ నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, జి శ్రీనివాస్, విజేందర్, క్యాథరాజు సతీష్, రామ్ చందర్, ఆసిఫ్ పాషా, వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్, దేవేందర్,రవికుమార్, రామ్ చందర్, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్,రమేష్, లావణ్య, పద్మ,తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల మున్సిపల్ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమం



**చేర్యాల, నేటిధాత్రి:**

చేర్యాల మున్సిపల్ పరిధిలో వన వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి మున్సిపల్ కమిషనర్. గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో కుడి చెరువు వద్ద కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్, ఆడేపు నరేందర్, కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి వాటర్ వర్క్ ఏఈ శ్రీకాంత్ , మేనేజర్ జే ప్రభాకర్ రికార్డ్ అసిస్టెంట్ కృష్ణ విజయలక్ష్మి, మరియు మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# మండల ప్రత్యేకాధికారిగా అనిల్ ప్రకాష్ కిరణ్



**రామడుగు, నేటిధాత్రి:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండల ప్రత్యేక అధికారిగా కరీంనగర్ జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఎంపీపీ కార్యాలయంలోని ఛాంబర్ లో ఎంపీడీవో రాజేశ్వరి తమ సిబ్బందితో కలిసి మండల ప్రత్యేక అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ బండ రాజశేఖర్ రెడ్డి, ఏపీఓ రాధ, పిఆర్ఏఈ సచిన్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

**హుజురాబాద్, నేటిధాత్రి:**

హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈరోజు శుక్రవారం ఉదయం హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మార్నింగ్ వాక్ లో పాల్గొని వాకర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో ప్రతినిత్యం వందలాదిమంది ప్రజలు వాకింగ్ చేస్తూ ఉంటారని, వారి సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆదే విధంగా వారు చెప్పిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని ప్రణవ్ పేర్కొన్నారు. హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ గ్రౌండ్ సంబంధించిన సమస్యలను ప్రణవ్ కి వివరించారు. డ్రైనేజీతో పాటు ట్రాక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా వీధి



దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సోల్లు బాబు, కొలిపాక శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, ఖాజీపేట శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, మిడిదొడ్డి శ్రీనివాస్, సొల్లు ధశరథం, తాళ్ళపెల్లి రమేష్, ప్రతాప్ నాగరాజు, కందుల సందీప్, సదానందం, కె.ఆర్, మండ సాయి, గణేష్, రమేష్, రాఘవేంద్ర, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

♦ నిరుద్యోగులకు అండగా కదం దొక్కిన విద్యార్థి సంఘ నాయకులు



**వీణవంక, ( కరీంనగర్ జిల్లా) నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ వన్ పోస్టుల 1:100 ప్రకారం నిర్వహించాలని. గ్రూప్-2 పోస్టుల సంఖ్యను పెంచి రీ నోటిఫికేషన్ నిర్వహించాలని డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని పోస్టుల సంఖ్యను పెంచాలని ఈరోజు హైదరాబాదులోని టీజీపీఎస్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన విద్యార్థి సంఘ నాయకులను వీణవంక ఎస్సై తోట తిరుపతి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ... నిర్బంధాలతో నిరుద్యోగుల తరఫున పోరాటం చేస్తున్న ఉద్యమాలను అణచలేరని కలబోలి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు మేధావులు అందరిని ఏకం చేసుకుని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల హక్కుల సాధనకై పోరాటాలు చేస్తుంటే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుంటే కనీసం పట్టించుకోకుండా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను,ఎమ్మెల్సీలను కొనుగోలుపై శ్రద్ధ సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు మీ పాలన ఇలానే కొనసాగితే భవిష్యత్తులో మీ ఉద్యోగాలు ఊడదీసే దాకా నిరుద్యోగులు నిద్రపోరని హెచ్చరించడం జరిగింది. బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ఆవుల తిరుపతి యాదవ్,అప్పని హరీష్ వర్మ , రాపర్తి అఖిల్ గౌడ్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ లను అరెస్టు చేయడం జరిగింది.

# అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు సంఘాల నేతల వెల్లడి

**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట పట్టణంలోని వివిధ ఆర్గనైజేషన్ల నాయకులను నిన్న అర్ధరాత్రి నుంచి అక్రమ అరెస్టులు చేపడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడమే కాకుండా ఈరోజు ఉద్యోగాలు రాని నిరుద్యోగులు మరియు వివిధ ఆర్గనైజేషన్ల నాయకులు కలిసి ప్రశ్నించడానికి వెళుతుంటే యావత్ తెలంగాణ నలుమూలల నిరుద్యోగులను, వివిధ ఆర్గనైజేషన్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టు అని అన్నారు. రేవంత్ రెడ్డి




మీకు నిరుద్యోగులు, వివిధ ఆర్గనైజేషన్ నాయకులన్న ఎందుకు ఇంత భయం%ొ%మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేపించిన ఎంతమందిని జైల్లో పెట్టిన వెనక్కు తగ్గే ప్రసక్తి లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాము, బి ఆర్ ఎస్వి టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్, సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం, పసునూటి వెంకటేష్ కెన్నీ, కొత్త గణపతి రెడ్డి, డివైఎఫ్ఐ జమ్మికుంట అధ్యక్షులు కరంకొండ శ్రావణ్ కుమార్. నాయకులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ కాలనీలో పర్యటించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, నేటిధాత్రి:**

ఈరోజు భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయని తెలుసుకొని పరిష్కరించడానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించారు. సుభాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం శిధిల అవస్థ పరిస్థితిలో ఉండటానికి చూసి వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు ప్రారంభించడం ఆదేశించారు కాలనీలో ప్రజలు రోడ్లు మరియు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేదని విన్నవించుకోగా , నూతన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని తెలియజేయగా వెంటనే గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి పూడిక తీయాలని, నూతన రోడ్లు , డ్రైనేజీలు నిర్మించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చి మొక్కల వలన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే అక్కడే ఉన్న ఈవో గారితో మాట్లాడి జెసిబి ని తెప్పించి మొక్కలు తీసివేత ప్రారంభించారు. కరకట్టకు ఆనుకొని ఉన్న నివాసాలకు కరెంటు స్తంభాలు లేవని, లో వోల్టేజ్ సమస్య ఉందని తెలియజేయగా వెంట ఉన్న కరెంటు ఏఈ తో మాట్లాడి లోవర్ దే సమస్య లేకుండా అవసరమైతే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అలాగే కొత్త కరెంటు స్తంభాలు పది రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో మిషన్



భగీరథ నీళ్లు కొరత ఉందని తెలియజేయగా వెంట ఉన్న మిషన్ భగీరథ ఏఈ ని వివరణ అడగగా సమస్య ఉందని చెప్పి దానిని వెంటనే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎండి నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, మామిడి పుల్లారావు, %దీ%. వెంకటరెడ్డి, ఎండి ఖాసింబి, చెగొండి శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, క్రాంతి యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పామిరెడ్డి పల్లి లో మంచినీటి ఎద్దడి

**వనపర్తి, నేటిధాత్రి:**

పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో 10 రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని మాజీ ఎంపిటిసి బాలస్వామి లక్ష్మణ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు . గ్రామసభలో గ్రామ అభివృద్ధి గురించి స్పెషల్ ఆఫీసర్ గ్రామంలో పైపులై లైన్ ఇతర అభివృద్ధి పనులు చేసుకోవడానికి దాతలు ముందుకు వస్తే ప్రభుత్వ నుండి బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని బాలస్వామి తెలిపారు తక్షణమే ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఎమ్మెల్యే మేగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో .బోర్లు వేయించి. మంచినీటి ఎద్దడి లేకుండా నివారించాలని వారు కోరారు గ్రామంలో ఒక వ్యవసాయ పొలం బోరు నుండి పైపులైన్ ద్వారా వాటర్ ట్యాంకు



కు అనుసంధానం చేశారని గ్రామ ప్రజలకు నీళ్లు సరిపోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు .మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుని నీటి సరఫరా చేయాలని లేనిచో గ్రామస్తుల ఆధ్వర్యంలో కాళీ బిందె లతో ధర్నా చేపడతామని వారు పేర్కొన్నారు

# చర్చలు ఎల్లవేళలా ఆహ్వానించదగ్గవే !

నేటిధాత్రి: డేస్క్,

రౌతు చురుకుగా ఉంటే..గుర్రం దౌడు తీస్తుంది. లేకుంటే నింపాదిగా నడుస్తుందన్నది సామెత. ఏ రాష్ట్రమైె నా అభివృద్ధిలో పరుగు తీయాలంటే సమర్థుడైన నాయకుడు ఉండాలి. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని పాలన సాగిస్తే...ప్రజల తప్పకుండా ఆదరిస్తారు. వారినే అందలం ఎక్కిస్తారు. ఈ ఒక్క సూత్రంతో పాలన సాగిస్తే అటు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు...ఇటు నాయకులు కూడా మంచి పేరు సంపాదించు కుంటారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలంతా నేతలను దౌడుయించారు. రాష్ట్ర విభజన తరవాత ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాలు ఆగమయ్యాయి. గత పదేళ్లలో తెలంగాణను విధ్వంసం చేసిన ఘన చరిత్ర కెసిఆర్‌ది. ఎపిని గత ఐదేళ్లలో దివాళా తీయించిన ఘనుడు వైఎస్ జగన్. వీరిద్దరి కారణంగా ఉమ్మడి ఎపిలో లేని సమస్యలు, అప్పులు ఇరు తెలుగు రాష్ట్రాలకు అంటుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వల్ప అప్పుల్లో ఉంటే ఇప్పుడు రమారమి 20 లక్షల కోట్ల అప్పుల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. అంటే విబజన వల్ల మంచి జరిగిందా లేక చెడు జరిగిందా అన్నది ఆలోచన చేయాలి. అప్పులు చేసిన రెండు కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. ఇకపోతే విభజనకు శ్రీకారం చుట్టిన నాటి యూపిఎ సర్కార్ విభజన సమస్యలపై స్పష్టత లేకుండా కాగితం చింపినట్లు చింపి పారేసింది.ఎవరి ఆస్తులు వారికి పంపి పెద్దతరహా లో పంచాయితీ చెప్పకుండా వదిలేసింది. ఈ క్రమంలో చర్చలు జరపాలని ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం, అందుకు శనివారం హైదరాబాద్వ ఏదిక కావడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. దీంతో పదేళ్లుగా నానుతన్న కొన్ని సమస్యలకయినా పరిష్కారం దక్కగలదు. ఇకపోతే విభజన వల్ల అటు జగన్ కుటుంబం, ఇటు కెసిఆర్ కుటుంబ, వారిని నమ్ముకున్న కొందరి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి. అప్పులు మాత్రం ప్రజల నెత్తిన పడ్డాయి. బిజెపి కూడా గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నా సమస్యలను పరిష్కరించలేదు. అందుకు చొరవకూడా చూపలేదు. బిజెపి సమర్థతకు ఇది నిదర్శనంగా చూడాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, కరీంనగర్ వెళ్లే రహదారిలో ఉన్న ఆర్మీభూములను కొంత వదులుకుంటే ..రోడ్డు వేయడానికి కుదురుతుంది. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి వాళ్లు ఇలాంటి చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థ నేతలుగా నిరూపించుకున్నారు. ఇకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన,పదేళ్ల తర్వాత కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి గత ముఖ్య మంత్రులు ఏనాడూ చొరవచూపలేదు. కెసిఆర్, జగన్ మీటింగ్‌లు పెట్టుకున్నా సమస్యలపై చర్చించలేదు. పరస్పరం స్వార్థ ప్రయోజనాలు, ఆస్తులు కాపాడుకునేలా చర్చ చేశారు తప్ప , విభజన సమస్యలపై ఏనాడూ దృష్టి సారించలేదు. ఈ తరుణంలో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్తగ ఆసిఎంలుగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు తమ స్థాయిలో సమావేశం కావాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. చర్చలు మొదలయితే..ఎక్కడో ఒక దగ్గర దానికి పరిష్కారం దక్క గలదు. ఒక్కసారి సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలనో,అవుతాయనో అశించడం కూడా సరికాదు. ఇలాంటి సమావేశాల ద్వారా మున్ముందు కొన్ని సమస్యలయినా పరిష్కారం కాగలవు. ఉదాహరణ కు భద్రాచలంను అనుకుని ఉన్న ఐదు గ్రామాల సమస్య కొలిక్కి రావచ్చు. చర్చల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంసిద్ధత సిద్దంగా ఉండడంతో ఇరువురిలోనూ సమస్యల పరిష్కారానికి నిజాయితీ కనిపిస్తోంది. చంద్రబాబు సిఎం అయినప్పుడు కెసిఆర్ తెలంగాణలో సిఎంగా ఉండడంతో ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు కాదుకదా.. చంద్ర బాబుపై కెసిఆర్‌కు ఓ రకమైన శతృత్వం ఉండేది. తాజాగా ఇరు ముఖ్యమంత్రుల మధ్య వ్యక్తిగత వైషమ్యాలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్యనే కాకుండా సోదరులైన ప్రజల మధ్య కూడా స్నేహ సంబంధాలు కొనసా గాలన్న ఆకాంక్ష కూడా ఉంది. కాబట్టి పట్టువిడుపులతో ఇద్దరూ ప్రయత్నిస్తే ఈ ఒక్క సమావేశంలోనే అన్ని సమస్యలు పరిష్కారం కాకున్నా, మున్ముందు దారి ఏర్పడగలదు.ఎంతటి జటిల సమస్యలనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చు. ఉమ్మడి సంస్థల విభజన, ఆస్తుల పంపకాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర అనేక అపరిష్కృత సమస్యలు ఉన్నా ఇవన్నీ ప్రభుత్వాల స్థాయిలో ఉన్నవి మాత్రమే. వీటిని చర్చించి, పట్టువిడుపులతో సాగితే సమస్యలకు పరిష్కారం లభించగలదు. అలాగే అంతర్ రాష్ట్ర జల వివాదాలు కూడా చర్చించుకుంటే ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు నెరవేరుతాయి. గతంలో కేసీఆర్, జగన్మోహన్ రెడ్డి ఇరువురూ పలుమార్లు సమావేశ మైనా జల జగడాల గురించి గాని, ఇతర అపరిష్కృత సమస్యలు గాని చర్చ చేయలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశం కావడం ద్వారా కృష్ణా, గోదావరి జలాల పంపిణీని ఓ స్థాయికి తీసుకుని రాగలరు. గత పదేళ్లుగా కేసీఆర్ అమలు జరిపిన భావోద్వేగ విధానాల ఫలితంగా జరిగిన నష్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమనంలోకి తీసుకోవాలి. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ చేపట్టిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు పదేళ్లు గడచిపోయినా ఇంతవరకు బయటికి రాలేదు. తిరిగి మరో ట్రిబ్యునల్ ఏర్పడింది. ఇది ఎంత కాలం తీసుకొంటుందో ఎవరూ చెప్పలేరు. అప్పటి వరకు అన్నదమ్ముల్లా ఉన్న తెలుగు మధ్య జలజగడాలు కొనసాగవలసిందేనా అన్నది ఆలోచించాలి. సమస్యలు పరిస్కారం కాకపోవడం వల్ల ఈ పదేళ్ల కాలంలో అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ తీవ్రంగా నష్టపోయాయి. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోవడం వల్ల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంలో వృధాగా కలిసి పోతున్నాయి. ఇవన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పరస్పరం ఇచ్చిపుచ్చు కునే ధోరణిలో సాగాలి. ఎవరు ఎక్కువ..ఎవరు తక్కువ అన్న చర్చ రాకుండా చూసుకోవాలి. మొత్తంగా ప్రజలకు మేలు జరగాలి. ఇరు రాష్ట్రాలు ఆర్థికంగా బలపడాలి. అప్పుడే విభజనకు అర్థం ఉంటుంది. ఇరు తెలుగు రాష్ట్రాలు అభివృద్దిలో పోటీ పడే అవకాశం వస్తుంది.

# అర్ధరాత్రి అరెస్టులు దుర్మార్గమైన చర్య

▶▶ అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు.




నర్సంపేట, నేటిధాత్రి:

విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న ప్రజాసంఘాలు విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గమైన చర్యలని ఎంసిపిఐ ( యు )నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల సమ యంలో తమ పార్టీ విద్యార్థి సంఘం నాయకుడు జన్ను రమేష్ ను చెన్నారావు పేట పోలీసులు అకారణంగా అరెస్టు చేయడాన్ని ఎంసిపి ఐ ( యు ) తీవ్రం గా రాజమౌళి ఖండిస్తున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కారణం లేకుండా అరెస్టు చేసి , నెక్కొండ పోలీస్ స్టేషన్ , చెన్నారా వుపేట పోలీస్ స్టేషన్ కు తిప్పుతూ ఇబ్బందుల గురి చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. నర్సంపేట మండలం మాదన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం , నేడు ప్రజా ఉద్యమాలు చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపినట్లుగానే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమాలను అణచివేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నదని అన్నారు. నిర్బంధ పాలన కొనసాగిస్తే రానున్న రోజుల్లో , ప్రజా ఉద్యమాలలో కాంగ్రెస్ పార్టీ కొట్టుకపోవడం ఖాయమని అని అన్నారు .అక్రమంగాఅరెస్టు చేసిన ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ ను , మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో ఎంసిపిఐ ( యు ) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం,పార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్ గుర్రం రవి ఆకుల రాజేందర్ , దండు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

# 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

♦ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్ మాదిగ



పరకాల, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ లకు 7శాతం రిజర్వేషన్ సరిపోదని పెరిగిన జనాభా ధామాషా ప్రకారం 12 శాతానికి పెంచి రిజర్వేషన్ ఇవ్వాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.తదుపరి మాదిగ ల లక్ష్యసాదనలో భాగంగా జులై 6న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో దళిత సంఘాల ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి పాల్గొంటున్నారని ఎంహెచ్ పిఎస్ నాయకులు,మాదిగ జెఏసి నాయకులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# హసన్ పర్తి మండల ప్రజా ప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

హసన్ పర్తి, నేటిధాత్రి:

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు జడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి లు ఆత్మీయ వీడుకోలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే ను ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి తదనంతరం మండల ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసిన సందర్భంగా పదివి కాలంలో వారు ప్రజలకు చేసిన సేవలను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించి అభినందలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవి ఐపోయిందనే భావన ఉండకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పట్ల ముందుండాలని నా సహాయ సహకారాలు మీకు ఉంటాయని తెలిపారు. హసన్ పర్తి మండలాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలుగా నా తోడ్పాటు ఉంటుందని అన్నారు.ఈ ఆత్మీయ వీడుకోలు కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునీత – రాజు, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత, వైస్ ఎంపిపి బండ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసిలు ఆకుల ఇంద్రయ్య, బండారి రజిత, కొయ్యాడ దీపిక, గౌరు సుమతి, వల్యకొండ హరికంత్ రావు, జట్టి మంజుల, పల్లె విజయ, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎపిమ్, ఏపీవో, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు



పరకాల నేటిధాత్రి:

పరకాల నూతన సీఐ గా పదవిభాధ్యతలు స్వీకరించిన వద్లూరి క్రాంతికుమార్ ని,పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి వారికి బొకే ఇచ్చి,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణతో పాటుగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,సమన్వయ కమిటీ, పట్టణ కమిటీ,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్ట్



పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుష్యంత్ రెడ్డి

నర్సంపేట, నేటిధాత్రి:

నేడు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై పోరాటంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి లో భాగంగా బిఆర్ఎస్వి నర్సంపేట టౌన్ ప్రెసిడెంట్ దేవోజు హేమంత్ ,బిఆర్ఎస్ యూత్ నాయకులు కమల్ లను నర్సంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాయుడి దుష్యంత్ రెడ్డి వారిని పోలీస్ స్టేషన్ లో పరామర్శించారు.ప్రజా సమస్యలు,విద్యార్థుల పట్ల పోరాటాలు చేస్తున్న విద్యార్థి,యువజన నాయకులను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు.పరామర్శించిన వారితో నర్సంపేట పట్టణ యూత్ జనరల్ సెక్రెటరీ నాయిని వేణు,9 వ వార్డు యూత్ అధ్యక్షులు గొడిశాల అనిల్ ,పట్టణ యూత్ ప్రచార కార్యదర్శి బీరం అనంత రెడ్డి ,17వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పల్నాటీ సందీప్, అగస్టీన్ ,సాయి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం



నెక్కొండ, నేటిధాత్రి:

వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నింగ్ రవీంద్రరావు ఆదేశాల మేరకు నెక్కొండ డిసిసిబి బ్యాంకులో శుక్రవారం ఏజీఎం పి కృష్ణమోహన్ బ్యాంకు సిబ్బంది మరియు పిఎసిఎస్ కార్యదర్శి తో రివ్యూ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం ప్రవేశపెట్టామని ఇందుకు గాను 8.10% అత్యధిక వడ్డీ చెల్లించనున్నామని ఎందుకోసం బ్యాంకు సిబ్బంది పిఎసిఎస్ కార్యదర్శులు డిపాజిట్లు విధివిగా సేకరించాలని, ఆయన అన్నారు అలాగే రుణమాఫీ కోసం అర్హులైన రైతులు ఆన్లైన్లో ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని సకాలంలో రుణాలు చెల్లించాలని రైతులకు నూతనంగా సౌకర్యం కల్పించాలని బ్యాంకులో డిపాజిట్లను పెంచాలని అంశంపై ఈ రివ్యూ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నెక్కొండ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఎం రజిత ఈ తిరుపతి బ్యాంకు సూపర్వైజర్ జి నితిన్ , సహకార సంఘాల కార్యదర్శులు నెక్కొండ కార్యదర్శి మొడెం సురేష్, సూరిపల్లి కె వీరస్వామి, రెడ్లవాడ ఎం జనార్దన్, అమినాబాద్ పి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఆర్టీసీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

♦మహిళలకు బహుమతులు అందజేసిన డిపో మేనేజర్ రవీందర్



పరకాల, నేటిధాత్రి:

తెలంగాణ ఆర్టీసీ ప్రవేశపెట్టిన డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళ ప్యాసింజర్ లకు బహుమతులు ప్రధానం చేస్తున్న పథకంలో భాగముగా శుక్రవారం రోజున తెలంగాణ ఆర్టీసీ పరకాల డిపో వారు డీలక్స్ బస్సులో ప్రయాణించిన మహిళ ప్రయాణికులకు పరకాల బస్టాండ్ ఆవరణలో డిపో మేనేజర్ రవిచందర్ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి చేతుల మీదుగా ముగ్గురు ప్రయాణికులు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి గంజ పద్మ,రెండవ బహుమతి,పూజారి అరుణ,మూడవ బహుమతి మమతలకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డీఎం రవిచందర్ మాట్లాడుతూ మహిళ ప్రయాణికులు అధిక సంఖ్యలో డీలక్స్ బస్సులో ప్రయాణించి టికెట్ వెనకవైపు వారి వివరాలు వ్రాసి బస్సులో ఉన్న లక్కి డిప్ బాక్స్ లో వేసి బహుమతులు గెలుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రయాణికులు పాల్గొన్నారు.

# నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాలాయి శ్రీనివాస్

♦ రెండోసారి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక.
♦పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రత్యేక గుర్తింపు.
♦హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..

నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్సంపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలాయి శ్రీనివాస్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్న పాలాయి శ్రీనివాస్ కే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం దక్కింది. సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా ఎమ్మెల్యే మాధవరెడ్డికి వీర విధేయులుగా ఉంటూ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేపథ్యంలోని ఆనాటి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయన సేవలను గుర్తించి 2005 సంవత్సరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలను అప్పగించగా 2005 నుండి 2011 వరకు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం దొంతి మాధవ రెడ్డికి నమ్మిన బంటుగా ఉంటూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కోసం నిత్యం కష్టపడిన ఆయన కార్యకర్త నుండి నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో మార్కెట్ చైర్మన్ గా పూర్తిస్థాయి సేవలు అందించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరోసారి శ్రీనివాస్ కు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పట్టం కట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

♦నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం..

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా శాఖమూరి హరిబాబు లను నియమించగా కమిటీ డైరెక్టర్లుగా బొల్లు రమేష్, కొల్లూరి మధుకర్, చీర అశోక్, కోరే కుమారస్వామి, హింగే రామారావు, చెల్పూరి జ్యోతి, అజ్మీర ధంజ్యానాయక్, డక్క శ్రీనివాస్, సలాఉద్దీన్ అయుబ్ ఖాన్, గట్టి సారంగపాణి, స్వామిశెట్టి



ప్రభాకర్ లను నియమిస్తూ వ్యాపాల వర్గాల నుండి బండారి దామోదర్, దుగ్గొండి పిఎసిఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడిఏ, నర్సంపేట మున్సిపల్ చైర్మన్ లకు కార్యవర్గంలో చోటు కల్పించారు.

# మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్



నర్సంపేట, నేటిధాత్రి:


నూతనంగా ఎన్నికైన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ను యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన అరు నెలల్లోనే నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా మరోసారి ఎన్నికైన పాలాయి శ్రీనివాస్ ను నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, ములుకల మనీష్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నాయకులు న్యాతిని రాంప్రసాద్, పాల్స ప్రశాంత్, ఎదరబోయిన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలం లో రైతు పచ్చి పాల భద్రయ్య భూమి ఆక్రమణ

- మనస్తాపంతో పురుగులమందు తాగి హాస్పిటల్లో పరిస్థితి విషమం..
- విచారణ చేపట్టిన రెవెన్యూ పోలీస్ అధికారులు...







**కారేపల్లి, నేటిధాత్రి:** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలు పల్లి రెవెన్యూ పరిధిలోని ఆల్యితండా గ్రామం సమీపంలో గల వ్యవసాయ భూమి పచ్చిపాలు భద్రయ్య కు చెందిన సర్వే నెంబర్ 548/37/అ/4లో వారసత్వంగా వస్తున్న వ్యవసాయ భూమి 1-20.ఒక ఎకరం ఇరువై గుంటలు పట్ట భూమి చుట్టూ పక్కల భద్రయ్య పాలి వాండ్ల భూములు ఉండగ అట్టి భూములు ఇల్లందు పట్టనానికి ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయం సమీపంలో ఉండగా అట్టి భూములపైన కన్నె సినీ మహబూబాబాద్ జీల్లా మరిపెడ బంగ్లా ఏరియాకు చేందిన గత ప్రభుత్వ హయాంలో ఉన్న ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ పదకం ప్రకారం అక్కడ భూములు ఉన్న యాదవ కులానికి చెందిన పచ్చి పాల భద్రయ్య పాలి వాండ్లను 1/70యాక్ట్ చట్టాన్ని చూపుతు గిరిజనేతరులను భయబ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుండి తక్కువ ధరకు భూములను కోనుగోలు చేసిన మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ తనబార్య బానోత్ లక్ష్మి పేరుతో సింగరేణి మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో పట్టా చేయించుకోని చుట్టూ మద్యలో ఉన్న పచ్చి పాల భద్రయ్య వ్యవసాయ భూమిని ఆక్రమించు కోని గత సంవత్సరం లో అతను వేసిన పత్తి చేను మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ తనబార్య బానోత్ లక్ష్మి మరియు పచ్చి పాల శ్రీనివాస్ అనుకోవాలి అనుచరులతో ట్రాక్టర్ తో పత్తి చేను దున్నించి పంటను పాడుచెసి భద్రయ్య ను నష్టపర్చగ వారు మండల తహశీల్దార్ కి జీల్లా కలెక్టర్ కి పోలీసు వారికి తనకు ఉన్న పట్ల భూమి ఆధారాలతో తెలియపర్చిన అధికారులు నిమ్మకు నిరెత్తినట్లుగ వ్యవహరిస్తూ పట్టించు కోవడం లేదని వారు కోర్టుని ఆశ్రయించి భద్రాచలం మెబైల్ కోర్టు నుండి ఓ.ఎస్.నెంబర్.259/2023 ప్రకారం 11-10-2023 న ఇంజెక్షన్ ఆర్డర్ తీసుకుని వచ్చి అధికారులకు చూపించిన పలితం లెదని అధికారులు మాజీ ఆర్టీఐ కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ కనుసన్నల్లో నడుస్తు వారి నే బెదిరించినారని ఈసంవత్సరం పంటసిజన్ కావడంతో గుగులోత్ శంకర్ నాయక్ అతని భార్య బానోత్ లక్ష్మి పచ్చి పాల శ్రీనివాస్ అనువారు వారి అనుచరులు మహబూబాబాద్ ఏరియా నుండి రెండు ట్రాక్టర్ లను ఆలియాతండా లో ఉన్న పచ్చి పాల భద్రయ్య వ్యవసాయ భూమిని 4-7-2024న ఉదయం సుమారు 8.గంటల సమయంలో ట్రాక్టర్ లతో దున్నుతుండగ తనకండ్ల ముందే తన భూమిని ఆక్రమించు కోని దున్నుతుండగ పచ్చి పాల భద్రయ్య అతని భార్య కోడలు వెళ్లి ట్రాక్టర్ లను ఆపిన ఆగకుండా దున్నుతూండగ ట్రాక్టర్ లకు అడ్డంగా భద్రయ్య వెళ్లిన ఆగకుండా తన భూమిని తనకండ్ల ఎందుకంటె దున్నుతుండగ మనస్తాపంతో పచ్చిపాల భద్రయ్య పురుగులమందు తాగి పడిపోవడంతో అతని భార్య బాగ్యమ్మ కోడలు స్వప్న వారి గ్రామం ఉసిరికాయలపల్లి లో ఉన్న బంధువులకు గ్రామస్తులకు జరిగిన విషయం తెలియపర్చగ వారు 108 కు తెలియపరచి రప్పించి భద్రయ్యను సమిపంలో ఉన్న ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి అక్కడ ప్రదమ చికిత్స చేపించి పరిస్థితి విషమంగా ఉందని వెంటనే ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం జరుగుతుండగ భద్రయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.అతని కుటుంబ సభ్యులు ఆవెదన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రం లో గత ప్రభుత్వ హయాంలో భూముల రేట్లు విపరీతంగా పెరిగి పోయి నందున భూ ఆక్రమణల పూర్వం మెదలైనదని నిరుపెద దళిత గిరిజన బిసిల భూములను కోంతమంది ఉన్నత దనిక వర్గాల వారు వారి రాజకీయ పలుకుబడితో నిరుపెద రైతుల భూములను దర్జాగా కబ్జా చేసుకుంటు న్నారని ఖమ్మం జిల్లా లో భూ ఆక్రమణ తో మారో రైతు మరణించిన రెండోవ రోజె సింగరేణి మండలం లోని ఉసిరికాయల పల్లి గ్రామస్తుడు భద్రయ్య పురుగులమందు త్రాగడం తో ఈవార్త దవనంల వ్యాపించి ప్రజల్లో చర్చంస నియంగ మారింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోని భూకబ్జా దారుల కబంద హస్తలనుండి కబ్జాకు గురైన పెదరైతులను ఆదుకోని వారి భూములను వారికి తిరిగి ఇప్పించాలని లెని పక్షంలో ఇలాంటి భూకబ్జా దారులు రాష్ట్ర వ్యాప్తంగా జీల్లా మండలం గ్రామంలో నుండి గల్లీవరకు కబ్జా దారులు రాజకియ నాయకుల అండదండలతో భూకబ్జాలు చేస్తూ కోట్లాకు పడగెత్తు తున్నారని పక్కా జీల్లా ల్లో కూడా ఇలాంటి శంకర్ నాయక్ లు భూకబ్జాలు చేస్తూ దవనంలా వ్యపిస్తున్నారు ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న కూడా లెక్క చేయకుండా సింగరేణి మండలంలో శంకర్ నాయక్ లాంటివారు పాగా వేస్తున్నరని ప్రజలు బహిరంగ గనే అనుకుంటున్నారు ఈ విషయం లో ఖమ్మం జిల్లా రూరల్ ఎసిపి. కారేపల్లి సిఐ ఎస్ఐ లు సంఘటన గురించి విచారణ చేపట్టారు ప్రభుత్వం అధికారులు మండల తహశీల్దార్ నర్సింహరావు ఎస్ఐ ఎన్. రాజారాం ఆర్ఐ జార్జ్ తోపాటు సిబ్బంది భూమి దగ్గరకు వెళ్ళి భూమి ఆక్రమణ గురించి విచారణ చేపట్టి ఆక్రమణ చేసి నా వారిపై చర్యలు తీసుకోని బాదితులకు తగు న్యాయం చేస్తామని తెలిపారు.

# సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలి

- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మల్లేష్ టి జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రగిరి శంకర్. విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ నేడు కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి సర్కార్ కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకొస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు గనులను వేలంపాట వేసి ప్రైవేటీకరణచే యాలని ఆలోచన విరమించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కార్మికుల హక్కులను కాలు రాస్తే ఊరుకునేలేదని వారు మండిపడ్డారుతెలంగాణ రాష్ట్ర సాధనలో కార్మికుల విరిచితమైన పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు తెలంగాణలో ఉన్నటువంటి సంపాదనను పెట్టుబడుదారులకు కట్టబడితే ఊరుకునేది లేదని అన్నారు కార్మికుల కోసం నిరంతర పోరాటాల నిర్వహిస్తామని చెప్పేసి తెలియజేశారు




# మృతుని కుటుంబానికి ఆర్థిక సయం



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి:**
రామాయంపేట పట్టణానికి చెందిన మెక్కొండ శ్రీశైలం అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రామాయంపేట పట్టణానికి చెందిన పుట్టి సందీప్. రొయ్యల నవీన్ ల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇదే కాకుండా వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని పిల్లల చదువు గాని ఇంకేమైనా ఆర్థికంగా అవసరమన్నా కూడా ఎల్లవేళలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామాయంపేట పట్టణానికి చెందిన పదో వార్డ్ యూత్ సభ్యులు మార్కు సతీష్. చిలుక విరాట్. కిరణ్ సాగర్. మెక్కొండా వికాస్. శ్రీకాంత్ సాగర్. చిలుక రమాకాంత్. దేవుని రంజిత్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలను సైతం

## పక్కన పెట్టిన రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హై స్కూల్




- పుస్తకాలని, స్కూల్ యూనిఫాంలను చట్ట వ్యతిరేకంగ, అధిక రేటుకి నిర్ధాక్షిణంగా విక్రయిస్తున్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్
- విద్యాహక్కు చట్టం 2009 ను అనుసరించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్. జితేష్ పాటిల్ .నీ మరియు జిల్లా విద్య శాఖ అధికారులను కోరడమైనది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేటిధాత్రి:**
చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ. తల్లితండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలతో తమ జీవితం కన్నా... తమ పిల్లల భవిష్యత్తు ముఖ్యమని తమ తమ కడుపులు మాడ్చుకొని సైతం పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివిస్తుంటే. ప్రైవేటు విద్యా సంస్థలు డబ్బులనే ప్రామాణికంగా తీసుకొని, కార్పొరేట్ విద్యా సంస్థలుగా ఎదుగుతున్నాయే తప్పా... ప్రామాణికమైన విద్యను విద్యార్థులకి అందించట్లేదు రుద్రంపూర్ లోని. సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో నిర్భయంగా ఇష్టారీతిన అధిక ధరలకు బుక్స్, బట్టలు, తదితర వస్తువులను రసీదు లేకుండా, జీఎస్టీ బిల్లు లేకుండా. నవోదయ బుక్ స్టాల్ వారు. సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ముద్ర తోటి ఉన్న నోట్ బుక్స్. అమ్ముతూనారు. అటు ప్రభుత్వాన్ని ఇటు తల్లి తండ్రులని మోసం చేయడమే కాకుండా. నిజాయితీ నేర్పించాల్సిన పాఠశాలలు ఎలా మోసం చేయాలో విద్యార్థులకి ఈ విధంగా నేర్పిస్తున్నాయి అనేది తీవ్ర పరినామం గా భావించాలి. తల్లితండ్రులు. వారి తల్లితండ్రులు ఒకప్పుడు వారి తల్లిదండ్రులువారిని చదివించలేదు అని. తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో కాకుండా. ప్రైవేట్ స్కూల్లో చదివించుకోవాలని.వారు పొజిషన్ లో చూడాలి అనుకొని ఇలాంటి ప్రైవేటు స్కూల్లలో చద్దివిస్తుంటే. స్కూల్ యాజమాన్యాలు మాత్రం విద్యార్థులకి 10వ తరగతిలో చూసి చదవడం మరియు వ్రాయడం నేర్పిస్తూ.బట్టి పట్టి చదివిస్తున్నాయి.10వ తరగతిలో పాస్ కావడమే గొప్పగా భావిస్తున్న విద్యా సంస్థలు విద్యార్థులను, తల్లితండ్రులను , దేశ భవిష్యత్తును అంధకారంలోకి తొసెస్తున్నాయి. పాఠశాలలో ఫీజులు కట్టడమే భారమైన ఈ రోజుల్లో . ఇలా.. బుక్స్, బట్టలు అని అధిక ధరలకు అమ్ముకుంటు, ప్రభుత్వ ఆదేశాల్ని విద్యా హక్కు చట్టాన్ని బాలల హక్కులను చట్టాన్ని పట్టించుకోకుండా అడ్డ దారిలో డబ్బులు వసూలు చేస్తున్నారు కాబట్టి ఈ పాఠశాలపై శాఖాపరమైన చర్యలు తీసుకొవాలి.మరియు ప్రతీ విద్యా సంస్థలను సందర్శించి, నోట్బుక్స్ నీ పరిశీలించి ... స్కూల్ పేరుతో ఉన్న నోట్స్ బుక్స్ కనపడితే ఆ ఆ స్కూళ్లపై కూడా విద్యా హక్కు చట్టం 2009 ను అనుసరించి తక్షణమే.చర్యలు తీసుకొని, తల్లితండ్రుల కష్టాన్ని, విద్యార్థుల భవిష్యత్తును కాపడవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నీ మరియు విద్యా శాఖ అధికారిని కోరుతూ... విద్యాశాఖ సూపర్ఇండెంట్ కి వినతి పత్రం అధించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్య నారాయణ మరియు బాధిత తల్లితండ్రులు పాల్గొన్నారు

# 75 వ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు



**ముత్తారం :- నేటిధాత్రి:**
ఐటీ భారీ పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్పీ ఎచ్ ఎస్ హైస్కూల్లో 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం స్కూల్ ఆవరణం లో మొక్కను నాటారు వారు మాట్లాడుతూ పచ్చని ప్రగతికి మెట్లు ప్రతి ఒక్కరూ ఇంటికో చెట్టు నాటలని సూచించారు చెట్లు నాటడం వలన కాలుష్యం నివారించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లలిత ఎంపీవో వేణు మాధవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ-ఆనంద్, కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్,సీనియర్ నాయకులు తూటి రఫీ,రాపల్లి రామన్న,బొల్లినేని బుచ్చా%శీ%రావు,చేలుకల జితేందర్,బాలసాని రాజుకుమార్,అనుమ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# సింగరేణి కాలరీస్ క్రొత్త బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదురుగా ది.05.07.2024 న ఒక రోజు నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది.దేశ వ్యాప్తంగా త్వరలో నిర్వహించబోయే బొగ్గు బావుల వేలం జాబితా నుండి సింగరేణి పరిధిలోవున్న ""శ్రావణ్ పల్లి "" బొగ్గు బావిని తొలగించి నామినేషన్ పద్ధతిలో సింగరేణికే శ్రావణ్ పల్లి ని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. గత 130 సంవత్సరాలుగా సింగరేణి బొగ్గు వ్యాపార రంగంలో గణనీయమైన చరిత్ర ఉందని, సింగరేణికి కావలసినంత నైపుణ్యత, పెట్టుబడి, యంత్రపరికరాలు, అనుభవం కలిగిన కార్మికులు, అధికారులు, యితర అన్ని సౌకర్యాలు సింగరేణికి ఉన్నాయని అందువలన మా ప్రాంతంలోని బొగ్గు బావులు మాకేయివ్వాలని కోరుతావున్నాం. కొత్త గనులు రాకపోతే 15 సంవత్సరాలలోనే సింగరేణి మూతపడే పరిస్థితులు ఉన్నాయని, సింగరేణి మూతపడితే కార్మికుల భవితవ్యం ఆగమ్యాగొచరంగా మారుతుందని తెలియజేస్తున్నాం. ముఖ్యంగా కారుణ్య నియామకాలతో ఉద్యోగాలలో చేరిన యువ కార్మికుల భవిష్యత్తు ప్రశ్నర్ధాకంగా మారుతుందని తెలియజేస్తున్నాము. లాబాలతో విరాజిల్లుతున్న సింగరేణి సంస్థని ముందుకు నడిపించే భాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, కార్మికులకు, సింగరేణికి నష్టం కలిగిస్తే కేంద్ర ప్రభుత్వం కార్మికుల ద్రోహిగా మిగిలిపోతుందని అంతోటి నాగేశ్వరావు అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోసించి, సింగరేణి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శ్రావణ్ పల్లి మైన్ ని సింగరేణికి కేటాయించాలని కోరుతున్నాం. సింగరేణిలో పనిచేసే ఎస్సీ ఎస్టీ. ఉద్యోగస్తులతో పాటు అన్ని కులాల, మతాల ఉద్యోగుల, కార్మికుల భవిష్యత్తు, సంక్షేమం ముఖ్యమని అంతోటి నాగేశ్వర్ రావు అన్నారు. సింగరేణి కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి కాలరీస్ ని కాపాడుకోవడంకోసం.ఎస్సీ ఎస్టీ. ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళనలను తీవ్రతరం చేస్తుందని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామని, సకల కార్మికుల ఉద్యమానికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ . అందెల ఆనందరావు, అసోసియేషన్ నాయకులు . రావు , మధుసూదన్ రావు (చిన్ని ), బందెల విజేందర్,.చక్రపాని,. శ్రీనివాస్, ప్. భద్రయ్య, . వెంకటేశ్వర్లు, సురేష్, . శ్రీనివాస్,కుంచం వెంకటేశ్వర్లు, రామారావు,.మురళి కృష్ణ, నాగరాజు, తోట రవి, శ్రీనివాస్, కేశవరావు, ఈశ్వర్ లాల్, మంద హనుమంతు, గుడివాడ సీతారామరాజు ,దీక్షలో పాల్గొన్నారు.సమ్మయ్య, ప్రవీణ్ కుమార్, మురళి, . సుమన్, శివ దర్శన్ తదితరులు సందర్శించారు.



# ఖబర్దార్ పుట్ట మధుకర్ శ్రీధర్ బాబు ని విమర్శించే హక్కు నీకు లేదు



- మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం
- మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ముత్తారం, నేటిధాత్రి:**
ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ ఇటీవల కూలిన ఓడేడు బ్రిడ్జిపై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్నటువంటి వ్యాఖ్యలు సరైనవి కావని హెచ్చరించారు. టిఆర్ఎస్ హయాంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొబ్బరికాయ కొట్టిన అనంతరమే సదరు కాంట్రాక్టుతో నా కమిషన్ నాకు కావాలి అని అతనిని బెదిరించినది నువ్వు కాదా మూడు నెలల క్రితం బ్రిడ్జి కూలిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కి స్థానిక ముత్తారం మండల నాయకులు తెలియజేయగానే సంబంధిత అధికారులను పిలిచి బ్రిడ్జికి అయ్యే ఖర్చు ఎంత అని కొత్త ఎస్టిమేంట్ 63 కోట్లుగా తయారు చేశారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక బ్రిడ్జి కూలీన నుండి ఇప్పటివరకు మేము ఒక్క మట్టి పెల్ల పని కూడా ఆ బ్రిడ్జి పైన చేయలేదు .. అంటే అది మీ బీఆర్ఎస్ హయాంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి పనులు చేసుకుంటూ చేసుకుంటూ చేసుకుంటూ లాస్ట్ 8 సంవత్సరాల వరకు కూలేటట్టు అయింది గాని ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు..ఏరోజు అయినా ఆ బ్రిడ్జి యొక్క నాసిరకం గురించి నీ వంతుగా ఏ ఒక్క రోజైనా సంబంధిత కాంట్రాక్టర్ తో నువ్వు మాట్లాడవా.. మీ ప్రభుత్వ హయాంలో యుద్ధ ప్రాతిపదికన సదరు కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించుకుంటూ పోతే ఈ బ్రిడ్జి సగం పనిలో ఆగేనా నీ అనాలోచిత నిర్ణయాల కారణం వల్ల ఈరోజు బ్రిడ్జి ఇన్ని సంవత్సరాల వ్యవధిలో పనులు ఆగిపోయి కూలడానికి ముఖ్య కారణం నువ్వే దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉంది.. మరొకసారి గనక దుద్దిళ్ల శ్రీధర్ బాబు పైన గాని శ్రీను బాబు పైన గాని అవాకులు చివాకులు మాట్లాడితే ప్రజా క్షేత్రంలో నీకు శిక్ష తప్పదు అని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మా ఆనంద్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముసమ్మయ్య,ముత్తారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కోల విజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చం రావు,తూటి రఫీ,రాపల్లి రామన్న,బాలసాని రాజ్ కుమార్,చేలుకల జితేందర్,అనుము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఫ్రైడే డ్రై డే లో 32 వ వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్



**వనపర్తి నేటిధాత్రి:**
బీ ఫ్రైడే డ్రై డే లో 32 వ వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ పాల్గొన్నారు. పాత అవుజులు గాని తాగినటువంటి కొబ్బరి బొండం లు కానీ నిల్వ ఉంచరాదు తగిన జాగ్రత్తలు పాటించి డెంగు మలేరియా బారిన ప్రజలు పడకుండా ఆరోగ్యంగా ఉండాలని . మున్సిపల్ సిబ్బందికి కౌన్సిలర్ నాగన్న యాదవ్ కు సహకరించాలని ఆర్పీ లక్ష్మి ఆశా కార్యకర్త మాధవి నరసింహులు కోరారు

# సినిధాత్రి





## డబుల్ ఇస్మార్ట్ షూట్‌కు రామ్-పూరీ టీం ప్యాకప్

టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం డబుల్ ఇస్మార్ట్ పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్నది. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఏదో ఒక ప్రమోషనల్ యాక్టివిటీతో మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది పూరీ టీం. ఇటీవలే ఫస్ట్ సింగిల్ %బాజుఞ్రూహీహూ=% ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేయగా.. నెట్టింటిని షేక్ చేస్తోంది. ఫైనల్‌గా డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. హీరోహీరోయిన్ల డ్యాన్సింగ్ మూడ్‌లో ఉన్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. మొత్తానికి ఫైనల్ అప్‌డేట్ ఇచ్చి సినిమాపై క్యూరియాసిటీ మరింత పెంచేస్తున్నాడు రామ్. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ అంటూ ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలంతో డిజైన్ చేసిన పోస్టర్‌లో రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని, భుజంపై గన్ పెట్టుకొని ధమ్‌కీ ఇస్తూ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాడు.

## కొత్త కాన్సెప్ట్‌తో కంగువ

సౌతిండియన్ స్టార్ సూర్య నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. దిశా పటాని కథానాయిక. శివ దర్శకత్వంలో కేఈ జ్ఞానవేల్‌రాజా, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది. ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమాను నైజాంలో విడుదల చేయనుంది. ఇప్పటివరకూ తెరపై రాని కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని, భారతీయ సినీ పరిశ్రమలో వస్తున్న మరో భారీ సినిమా ఇదని, మొత్తం పది భాషల్లో సినిమా విడుదల కానుందని నిర్మాతలు తెలిపారు. బాబీ డియోల్, యోగి బాబు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: వెట్రి పళనిస్వామి, మాటలు: మదన్ కార్కే, కథ: శివ, ఆదినారాయణ.



## కుబేర ఫస్ట్ లుక్ గ్లింప్స్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి కుబేర టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అనే క్యాప్షన్‌తో చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ గ్లింప్స్ చేశారు. నిర్మానుష్యంగా ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లిన రష్మిక గుంతలో పూడ్చిపెట్టిన ట్రాలీ బ్యాగ్‌ను బయటకు తీయగా.. డబ్బుతో నిండి ఉంది. ఇంతకీ రష్మిక ఆ బ్యాగ్‌ను ఎక్కడికి తీసుకెళ్లిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న కుబేర ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే ధనుష్, నాగార్జున, రష్మిక టీం ముంబై షెడ్యూల్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. జుహూ బీచ్‌లో ధనుష్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించగా.. ఈ విజువల్స్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో కూడా ధనుష్, అక్కినేని నాగార్జున మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు.

## ఇలాంటి చెత్తప్రశ్నలు అడక్కండి..

సోషల్ మీడియా పుణ్యమా అని అభిమానులతో ఈజీగా ఇంటరాక్ట్ అవ్వగలుగుతున్నారు నేటి కథానాయికలు. ఈ విషయంలో ఎక్కువగా ఉత్సాహం చూపే కథానాయిక శృతిహాసన్. ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టా ద్వారా ఫ్యాన్స్‌తో చిట్‌చాట్ నిర్వహిస్తుంటారామె. ఇటీవల నిర్వహించిన చిట్‌చాట్‌లో ఫాలోవర్స్ అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరంగా సమాధానాలిచ్చేసింది శృతిహాసన్. ప్రేమ అనే పదానికి అర్థం చెబుతూ 'అదొక అద్భుతమైన భావన. ప్రతి మనిషినీ విజయం వైపు నడిపించేది ప్రేమే. ఈ సందర్భంగా సమాజానికి నేను చెప్పేది ఒక్కటే. అందరూ తాము చేసే పనిని ప్రేమించండి.' అని చెప్పుకొచ్చింది శ్రుతి. ఇంతలో ఓ నెటిజన్ 'పెళ్లెప్పుడు చేసుకుంటారు?' అనడగ్గా.. శ్రుతి కాస్తంగా అసహనం వ్యక్తం చేస్తూ.. 'నేను చేసుకోనుసార్..' అని ఫన్నీ రిట్కప్లై ఇచ్చేసింది. మీ భాగస్వామికి ఉండాల్సిన అర్హతలు? అని మరో నెటిజన్ అడగ్గా.. 'ఇది 2014.. దయచేసి ఇలాంటి చెత్త ప్రశ్నలు అమ్మాయిల్ని అడగడం ఆపేయండి. వారికి ఎలా సంతోషం అనిపిస్తే అలా బతకనివ్వండి. ఇలాంటి ప్రశ్నలు వినడానికి సిల్లీగా ఉంటాయి' అంటూ ఇరిటేట్ అయ్యింది శృతిహాసన్. 'మీరు ప్రస్తుతం సింగిలా?' అనడిగితే.. 'ఇలాంటి ప్రశ్నలు నాకు నచ్చవ్' అంటూనే 'రిలేషన్ కోసం ఎదురు చూస్తున్నాను' అని సమాధానమిచ్చింది శృతిహాసన్. ఢిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో ఆమె నాలుగేళ్లు రిలేషన్‌లో ఉండి, ఇటీవలే బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే.



## టాలీవుడ్‌లోకి కామెడీ క్వీన్

ఫమస్ కంటెంట్ క్రియేటర్ నిహారిక ఎన్‌ఎం టాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నది. ప్రతిష్టాత్మక గీతాఆర్ట్స్ నిర్మించనున్న సినిమా ద్వారా నిహారిక చిత్రరంగ ప్రవేశం చేయనున్నది. గురువారం ఆమె పుట్టినరోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, టాలీవుడ్‌లోకి ఆమెకు ఆహ్వానం పలుకుతూ గీతాఆర్ట్స్ సంస్థ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. థియేటర్ ఆర్ట్స్ అంటే తనకు చిన్నప్పట్నుంచీ ఇష్టమని, పదో తరగతిలోనే యూట్యూబ్ ఇన్ఫ్లూయెన్సర్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన తనకు ఆరు మిలియన్ సబ్ స్క్రైబర్స్ ఉన్నారని ఆమె చెబుతున్నారు. సోషల్‌మీడియాలో ఎంటర్‌టైన్‌మెంట్ కామెడీ క్వీన్‌గా పేరు తెచ్చుకున్న నిహారిక వెండితెరపై కూడా తప్పకుండా సత్తా చాటుతుందని పలువురు అభిప్రాయం వక్తం చేస్తున్నారు.



## శరవేగంగా విశ్వంభర

జగదేకవీరుడు-అతిలోకసుందరి, అంజి చిత్రాల తర్వాత చిరంజీవి చేస్తున్న సోషియోఫాంటసీ సినిమా 'విశ్వంభర'. ఈ సినిమాపై ఆడియన్స్‌లో అంచనాలు ఓ స్థాయిలో ఉన్నాయి. జనవరి 10న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. కథాపరంగా ఈ సినిమాకు వీఎఫ్ఎక్స్ చాలా అవసరం. అందుకే అత్యున్నత స్థాయిలో విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్‌కు కూడా ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉండటంతో ఓవైపు ప్రొడక్షన్‌నూ, మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్‌నూ ఏకకాలంలో కొనసాగిస్తున్నారు. ఇదిలావుండగా తాజాగా మేకర్స్ ఈ సినిమా డబ్బింగ్ పనులను కూడా మొదలుపెట్టారు. ప్రతిష్టాత్మక యూవీక్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్న ఈ సినిమాలో చిరంజీవి ఆంజనేయభక్తుడిగా కనిపించనున్నారు. ఇందులో యాక్షన్ సీక్వెన్స్ కూడా అద్భుతంగా ఉంటాయని, తెరపై కొత్త చిరంజీవిని చూస్తారని దర్శకుడు వశిష్ట చెబుతున్నారు. త్రిష, అషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో కునాల్ కపూర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి కెమెరా: చోటా కె.నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.



# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-9






ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



# దోషులు తప్పించుకొని... అనిల్‌ను ఇరికించి!

## సినీ కార్మికుల భూమిలో పెద్దలకు స్థలాలెందుకు?

- జీవో.నెం.658 లో చిత్రపురిలో అపార్ట్ మెంట్ ఫ్లాట్స్‌కు మాత్రమే పర్మిషన్ ఉంది
- 14 ఎకరాలు అక్రమంగా ఆక్రమించి రో హౌస్‌లు ఎలా కట్టుకున్నారు.
- రో హౌస్‌ల స్థానంలో కనీసం 2 వేల ఫ్లాట్స్ నిర్మాణం చేయొచ్చు.
- ట్విన్ టవర్స్ తో పాటు, 14 ఎకరాల్లో అపార్టుమెంట్లు కట్టాలి.
- ఉన్న ఫలంగా "కాదంబరి" అమెరికా ఎందుకు చెక్కేసినట్లు!
- నెపం "అనిల్" మీద నెట్టి తప్పించుకోవాలనుకుంటున్నదెవరు!
- రో హౌజ్‌ల కేటాయింపు సమయంలో అనిల్ కుర్చీలో లేరు.
- రో హౌజ్‌లకు సంబంధించిన అంశానికి అనిల్‌కు సంబంధం లేదు.
- దొంగలు దొంగలు స్థలాలు పంచుకొని రో హౌస్‌లు కట్టుకున్నారు.
- పర్మిషన్ లేని రో హౌస్‌ల కూల్చివేతలు ఎవరు అడ్డుకుంటున్నారు!
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కాకుండా అడ్డు పడుతున్నదెవరు?
- అసలు రో హౌజ్‌లకు పర్మిషనే లేదు.
- ప్రత్యేక ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి వీలు లేదు.
- పెద్దలే గద్దలు..కార్మికులు సమిధలు!
- "అనిల్"ను "బలికా బకరా" చేసిందెవరు?
- అసలు "అనిల్"ను ఇరికించిందెవరు?
- ఇరవై ఏళ్ల చెలామణి సుద్దపూసలెవరు?
- "అనిల్"ను ముందు పెట్టి నాటకాలాడిందెవరు!
- గద్దలు ఇటు రో హౌస్‌లు అటు ఫ్లాట్లు కొట్టేశారు.
- ఒక్కక్కరు పదుల సంఖ్యలో ఫ్లాట్లు ఎలా తీసుకున్నారు!
- కార్మికులందరికీ న్యాయం చేయొచ్చు!
- సమాధానాలు చెప్పాల్సిన సమయంలో ఎందుకు పారిపోయినట్లు!
- అనిల్ ప్రశ్నలకు జవాబులు ఎందుకివ్వలేదు!
- రో హౌస్‌లు తీసుకున్న వారు తేలుకుట్టిన దొంగలయ్యారు.

హైదరాబాద్,నేటిధాత్రి: ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడని పెద్దలు చెప్పారు. ఇప్పుడు చిత్రపురి విషయంలోనూ అదే జరుగుతోంది. చిత్రపురి సొసైటీ చైర్మనైన పాపానికి చేయాల్సిందా చేసిన పెద్దలు తప్పుకున్నారు. ఏ పాపం తెలియని వల్లభనేని అనిల్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అసలు చిత్రపురి సొసైటీలో ఏం జరిగింది? ఏం జరుగుతోందన్నది తెలియని వాళ్లంతా మాట్లాడుతున్నారు. ఏవేవో విమర్శలు చేస్తున్నారు. అసలు నిజాలు తెలుసుకోవాలన్న ఆలోచన ఏ ఒక్కరిలో లేదు. ఎంత సేపు ఏదో ఒకటి మాట్లాడాలి. సొసైటీని ఇరుకున పెట్టాలి. అనిల్‌ను ఇబ్బంది పెట్టాలన్న ఆలోచనే చేస్తున్నారు. అసలు చిత్రపురిలో అవకవకలు జరగలేదని అనిల్ కూడా చెప్పడం లేదు. జరిగిన అవకతవకలు తన హయాంలో జరిగినవి కాదు. వాటిని సరిదిద్దే అధికారం అనిల్‌కు లేదు. ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేయాలన్న సంకల్పంతో అనిల్ ఎంతో కష్టపడుతుంటే కొంత మంది అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. గతంలో తప్పులు చేసి, తమ ఇష్టానుసారం వ్యవహరించిన వాళ్లు ఇప్పుడు తమ పప్పులు ఉడకడం లేదని వివాదాలు సృష్టిస్తున్నారు. వాళ్ల పేర్లు బైటకు రాకుండా అనిల్ ను ముందు పెడుతున్నారు. పెద్దలే గద్దలు...కార్మికులు సమిధలు! ఈ విషయంలో ఎలాగైనా కార్మికులకు కచ్చితంగా న్యాయం చేయాలన్న పట్టుదలతో వల్లభనేని అనిల్ వున్నారు. కానీ కొంత మంది సోకాల్డ్ పెద్దలు అనిల్ ను ముందుకు వెళ్లనివ్వడం లేదు. కార్మికులకు న్యాయం జరగాలని ఆ పెద్దలకు లేదు. అందుకే ఇదంతా చేస్తున్నారు. ఆఖరకు అనిల్ ను బలికా బకరా చేయాలని పన్నాగం పన్నారు. కొంతమందిని ఎగదోసి కొన్నేళ్లుగా సొసైటీని అబాసుపాలు చేస్తున్నారు. కార్మికులలో అభద్రతా భావం పురిగొల్పుతున్నారు. ఇక్కడ మరో విషయమేమిటంటే అసలైన దోషులు దోషులు తప్పించుకొని తిరుగుతున్నారు. చైర్మన్ అనిల్‌ను ఇరికించి చేతులు కడుక్కుందామని చూస్తున్నారు. అసలు చిత్రపురికి అర్థం మార్చేస్తున్నారు. చిత్రపురిలో కార్మికులకు చోటు లేకుండా చేయాలని కుట్ర చేశారు. పైకి మాత్రం కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. నిజంగా అంత గొప్ప గుణమే వుంటే వాళ్లకు చిత్రపురిలో ఇళ్లెందుకు? ఫ్లాట్స్ ఎందుకు తీసున్నారు? అనుయాయుల పేరుతో ఇష్టం వచ్చినట్లు ఫ్లాట్లు ఎలా పంచుకున్నారు. నిజంగానే వారిది గొప్ప మనసైతే రో హౌస్ లెందుకు? కార్మికుల భూమిలో విల్లాలను తలదన్నేటు వంటి రో హౌస్ లు ఎందుకు కట్టుకున్నారు. కార్మిక పక్షపాతులైతే రో హౌస్ లన్నీ సొసైటీ పరం చేయండి. అసలు రో హౌస్ ల నిర్మాణం చట్ట విరుద్ధం. అక్కడ ప్రత్యేకమైన ఇళ్ల నిర్మాణం చేపట్టకూడదు. ప్రభుత్వం ఇచ్చిన జీవో. 658 ప్రకారం మొత్తం చిత్రపురి సొసైటీ స్థలంలో కేవలం ఫ్లాట్స్ మాత్రమే నిర్మాణం చేయాలి. కానీ కొంత మంది పెద్దలు రో హౌస్ లు నిర్మాణం చేసుకున్నారు. అయితే రో హౌజ్‌ల కేటాయింపు సమయంలో అనిల్ కుర్చీలో లేరు. అసలు ఈ రో హౌస్ ల అంశం అనిల్ కు సంబంధం లేదు. రో హౌస్ ల నిర్మాణం వెనుక సొసైటీ లేదు. ఈ విషయం తెలియక చాలా మంది అపోహ పడుతున్నారు. ఎవరో చెప్పిన మాటలు నమ్మి సొసైటీ మీద బురద జల్లుతున్నారు. ప్రత్యేకంగా అనిల్ మీద ఆరోపణలు చేస్తున్నారు. రో హౌజ్‌లకు సంబంధించిన అంశానికి అనిల్‌కు సంబంధం లేదు. ఆయన కూడా ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా చాలా మంది వినిపించుకోవడం లేదు. ఎంత సేపు కొంతమంది చెప్పిన మాటలే పట్టుకుంటున్నారు. ఆ చెప్పే వారందరికీ, సొసైటీపై విమర్శలు చేయాలని ఉసి గొల్పుతున్న వారందరికీ రో హౌస్ లున్నాయి. రో హౌస్ లన్నీ తీసేయ్యాలి. 14 ఎకరాల స్థలాన్ని 200 మంది చేతుల్లోకి వెళ్లడం అనిల్ కు సుతారం ఇష్టం లేదు. రో హౌస్ లన్నవి అక్రమ నిర్మాణాలు. వాటిని కూల్చేసి ఆ స్థలంలో కార్మికులకు కనీసం 2000 ఫ్లాట్స్ నిర్మాణం చేయొచ్చు. కార్మికులందరికీ న్యాయం చేయొచ్చన్నదే అనిల్ ఆలోచన. దానిని పసిగట్టిన పెద్దలు ఎలాగైనా అనిల్ ను తప్పించాలని కుట్రకు తెరతీశారు. ఇలాంటి కుట్రలు ఎదురౌతాయని అనిల్ కు సైతం తెలుసు. అందుకే అన్ని విషయాలు బైట పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఆగష్టు నెల మొదటి వారం సొసైటీ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయాలనుకుంటున్నాడు. అసలు నిజానిజాలు అప్పుడు బైట పడతాయని ధీమాగా వున్నారు. దొంగలు దొంగలు స్థలాలు పంచుకొని రో హౌస్‌లు కట్టుకున్నారు. ఇప్పుడు అనిల్ మీదకు కార్మికులను ఎగదోస్తున్నారు. ఇక్కడ అందరూ గమనించాల్సిన విషయమేమిటంటే అసలు రో హౌజ్‌లకు పర్మిషనే లేదు. ఒకరి తర్వాత ఒకరు తమ ఇష్టానుసారం రో హౌస్ లు నిర్మాణం చేసుకున్నారు. తమను అడ్డుకునే శక్తి కార్మికులకు లేదని వారికి తెలుసు. ప్రభుత్వాలు కూడా ఏ చర్చలైనా తమతోనే చేస్తాయన్న ధీమా! కార్మికులను పిలిపించుకొని ఇంతవరకు పదేళ్లలో గత ప్రభుత్వ పెద్దలు మాట్లాడింది లేదు. కార్మికులను పెనం మీద నుంచి పొయ్యిలో వేశారే గాని అండగా వుండలేదు. న్యాయం చేయలేదు. పైగా కార్మికులకు పెద్దలతో గొడవెందుకు అని హిత బోధ చేసి పంపించారు. కార్మికులు సమస్యలు చెప్పుకోడానికి వెళ్లి సందర్భంలో అసలు విషయాలు తెలుసుకొని అప్పటి ప్రభుత్వ కీలక నాయకులు కూడా రో హౌస్ లు దక్కించుకున్నారు. కంచే చేను మేస్తే చెప్పుకునే దిక్కు వుంటుందా? కొత్త ప్రభుత్వం వచ్చింది. చొరవ తీసుకొని రో హౌస్ ల వ్యవహారంపై దృష్టి పెడితే బిఆర్ఎస్ నాయకుల భండారం కూడా బైటపడుతుంది. అంతే కాకుండా సొసైటీని గుప్పిట్లో పెట్టుకొని కొంతమంది పదుల సంఖ్యలో ఫ్లాట్స్ కొనుగోలు చేశారు. కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారు. అలా తీసుకున్న వారి భండారం కూడా బయటపడే సమయం ఆసన్నమైంది. అందులో కార్మికుల సంక్షేమం అంటూ కథలు చెప్పే కాదంబరి కిరణ్ కుమార్ కు ఎన్ని రో హౌస్ లున్నాయో! ఆయనే చెప్పాల్సిన అవసరం వుంది. లేకుంటే సొసైటీ సర్వసభ్య సమావేశంలో అనిల్ వెల్లడిండానికి సిద్ధంగా వున్నారు. వినోద్ బాలకు ఎన్ని ఫ్లాట్స్ వున్నాయో! ఎన్ని రో హౌస్ లున్నాయో! ఆగష్టు లో వెలుగులోకి రానుంది. ఇలా పోలీసు కేసులను తప్పించుకునేందుకు, బెయిల్ పై బైట వున్న వారందరి బాగోతాలు వెల్లడికానున్నాయి. ఇక వీటి లెక్కలు బయటకు రాకుండా అడ్డుకున్న టిఆర్ఎస్ నాయకుల సంగతి కూడా తేలనుంది. పెద్ద మనుషుల వేషంలో ఇలా కార్మికుల కష్టం దోచుకొని సోకులు పోతున్న వారి అసలు నిజ స్వరూపాలు బైటపడనున్నాయి. ఒక్కక్కరు పదుల సంఖ్యలో ఫ్లాట్లు ఎలా తీసుకున్నారు! అన్న సంగతి సొసైటీ సభ్యులంది ముందు పెడితే గాని ప్రక్షాళన జరగదు. కార్మికులకు న్యాయం జరగదు. అందుకే రో హౌస్ అన్నింటినీ స్వాధీనం చేయాల్సిన అవసరం వుంది. 14 ఎకరాల భూమిని తమ గుప్పిట్లో పెట్టుకొని రో హౌస్ లు నిర్మించుకొని, చిలకపలుకులు పలుకుతున్న వారి సంగతి సొసైటీ సభ్యులే చూసుకుంటారు. చేయాల్సిందంతా చేసి, అనిల్ ను ఇరికించి తప్పించుకోవాలని చూశారు. అనిల్ ని భయపెట్టాలని చూశారు. రో హౌస్‌ల స్థానంలో కనీసం 2 వేల ఫ్లట్స్ నిర్మాణం చేయొచ్చని ఎప్పుడైతే అనిల్ ప్రతిపాదన తెచ్చారో అప్పటి నుండి అనిల్ పై కక్ష్య కట్టారు. అనిల్ ను తప్పించాలని ఎత్తుగడ వేశారు. అనిల్ అడ్డు తొలగిస్తే అడిగే వారుం డరని రాజకీయం చేశారు. అనిల్ ను సొసైటీ చైర్మన్ పదవి నుంచి తప్పించి, ఇతరులను తెచ్చి పెడితే ఇక ఆ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టొచ్చని అనుకున్నారు. కానీ కార్మికులం దరికీ న్యాయం చేయాలన్న పట్టుదలతో వున్న అని కచ్చితంగా న్యాయం చేయాలన్న బలమైన సంకల్పంతో వున్నారు. ట్విన్ టవర్స్ తో పాటు, 14 ఎకరాలు అప్పా ర్టుమెంట్లు కట్టాలని గట్టిగా కొట్లాడుతున్నాడు. అనిల్ బెయిల్ మీద రావడంతో కొంత మంది లో వణుకు మొదలైంది. అది చిలికి చిలికి గాలి వానయ్యేలా వుందని వారిలో భయం పట్టుకున్నది. ఇప్పటి వరకు కొంతమందిని సొసైటీ మీదకు ఎగదోసిన కాదంబరి కిరణ్ కుమార్ అమెరికా వెళ్లినట్లు సమాచారం. బెయిల్ పై వున్న వారు కోర్టు అనుమతితో మాత్రమే వెళ్లాలి. మరి అనుమతి తీసుకున్నారా! లేదా తెలియాల్సి వుంది. ఆగష్టులో తన నిజ స్వరూపం బట్ట బయలౌతుందన్న అనుమానంతో అమెరికా చెక్కేశాడని కొంత మంది అంటున్నారు. ఇటీవల అనిల్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చాలా విషయాలు వెల్లడించారు. దాంతో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. సమాధానాలు చెప్పాల్సిన సమయంలో ఎందుకు కాదంబరి పారిపోయినట్లు! అనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి. కాకపోతే అక్రమంగా రో హౌస్ లు నిర్మాణం చేసుకున్న వారు తేలుకుట్టిన దొంగలయ్యారు. అందరూ ఎక్కడిక్కడ గప్ చుప్ అయ్యారు. ఇక్కడ మరి కొన్ని విషయాలపై స్పష్టత రావాల్సివుంది. పర్మిషన్ లేని రో హౌస్ ల కూల్చివేతలు ఎవరు అడ్డుకుం టున్నారు! కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కాకుండా అడ్డు పడుతు న్నదెవరు? తేలితే కార్మికులకు న్యాయం జరగడం ఖాయం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999